**రామల్లాహ్ లో పాలేస్టిన్-భారత్ టెక్నో పార్క్ ఏర్పాటుకై భారత్ మరియు పాలేస్టిన్ ల మధ్య MOU సంతకం**

అక్టోబర్ 31, 2016

రామల్లాహ్ లో పాలేస్టిన్-భారత్ టెక్నో పార్క్ ఏర్పాటుకై భారత్ మరియు పాలేస్టిన్ లు 31 అక్టోబర్, 2016 న ఒక మెమోరాండమ్ ఆఫ్ అండర్స్టాండింగ్ (MOU) పై సంతకం చేసాయి. అక్టోబర్ 2015 లో గౌరవనీయులైన భారత రాష్ట్రపతి పాలేస్టిన్ పర్యటించిన సమయములో, ఈ పార్క్ ఏర్పాటు గురించిన ప్రకటన జరిగింది. భారత ప్రభుత్వం ఈ పార్క్ ఏర్పాటు కొరకు US$ 12 మిలియన్లను గ్రాంటుగా, రెండు సంవత్సరాలలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి US$ 3 మిలియన్లు చొప్పున, అందించే విధంగా ప్రకటన చేసింది. ఈ ప్రాజెక్టు కొరకై పాలేస్టిన్ పక్షం భూమి ఇచ్చింది. తయారు అయిన తరువాత, ఈ టెక్నో పార్క్ సంపూర్ణ IT సౌకర్యాలతో అన్నీ IT-సంబంధిత సేవ అవసరాలకు ఒకే చోట పరిష్కారం ఇచ్చే విధంగా వుంటుంది మరియు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని IT కంపెనీలకు మరియు విదేశీ కంపెనీలకు అందించి స్థానిక వాణిజ్యానికి, విశ్వవిద్యాలయాలకు మరియు ఇతర సంస్థలకు లాభం కలిగించనుంది.

ఈ సహాయం పాలెస్టినియాన్ కాజ్ కు మద్దతు ఇవ్వాలన్న భారత ప్రభుత్వం యొక్క బలమైన నిబద్ధత లో ఒక భాగం. ఈ ప్రాజెక్టు యువ పాలేస్టీనియన్లకు ఉద్యోగాలు కల్పించటంలో, వాణిజ్య మరియు ఇతర అవకాశాలు అందించటంలో సహాయపడుతుంది.

న్యూ ఢిల్లీ
అక్టోబర్ 31, 2016